సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...

సోమవారం 20 జనవరి
2025 , పేజీలు 05

# అదిలాబాద్ - మంచిర్యాల



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్


## లబ్ధిదారుల గుర్తింపు సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జనవరి 19, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నూతన పథకాల లబ్ధిదారుల గుర్తింపు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి నూతన పథకాల లబ్ధిదారుల ఎంపిక సర్వే,గ్రామ,వార్డు సభలు, పథకాల అమలుపై అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి కలెక్టర్ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇండ్ల పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని సూచించారు.లబ్ధిదారుల ఎంపిక కై జరుగుతున్న క్షేత్రస్థాయి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలు జరుగకుండా నిర్దేశిత గడువులోగా సర్వేను పూర్తి చేయాలన్నారు. రోజువారీగా నిర్వహించిన సర్వే వివరాలను ఎప్పటికప్పుడు అందజేయాలని తెలిపారు.సర్వే సమయంలో ప్రజల అనుమానాలను నివృత్తి చేయాలని తెలిపారు. సర్వే సమయంలో ప్రజల అనుమానాలను నివృత్తి చేయాలని తెలిపారు. సర్వేలో పేర్లు లేని వారిని ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తులు

మిగితా.. 2లో

## ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులందరికీ అందించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**కాగజ్ నగర్ 19 జనవరి సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ఫలాలు జిల్లాలోని అర్హులందరికీ అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఆదివారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి కాగజ్ నగర్ డివిజన్ తహసిల్దార్లు, మండల వ్యవసాయ శాఖ అధికారులతో రైతు భరోసా, రేషన్ కార్డుల జారీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా పథకంలో భాగంగా జిల్లాలో వ్యవసాయ సాగుకు యోగ్యం గల ప్రతి రైతుకు పథకం అందించాలని,



సాగుకు యోగ్యం కానీ రాళ్లు, గుట్టలు, నివాస గృహాలు, వెంచర్లు, లే అవుట్లు, అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం సేకరించిన భూములు, ఇరిగేషన్ భూములు, చెరువులు, కాలువలు, రహదారులు, రైల్వే లైన్ల కోసం కేటాయించిన భూములను రైతు భరోసా జాబితా నుండి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**-మంచిర్యాల డీసీపీ భాస్కర్**

**మంచిర్యాల టౌన్, సూర్య మేజర్ న్యూస్** :మంచిర్యాల డీసీపీ కార్యాలయంలోని వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు విధిగా పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని





మంచిర్యాల డీసీపీ భాస్కర్ అన్నారు.డీసీపీతో కలసి రవాణాశాఖ అధికారులు రోడ్డు భద్రత మాసోత్సవాల ప్రచార కర పత్రాల పోస్టర్లు ఆవిష్కరించారు. డీసీపీ మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

### యువత చదువుతో పాటు

## క్రీడల్లో రాణించాలి

**- మందమర్రి సిఐ శశిదర్ రెడ్డి**

**కాసిపేట,జనవరి 19, సూర్య మేజర్ న్యూస్**

యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని మందమర్రి సిఐ శశిదర్ రెడ్డి అన్నారు. ఆదివారం కాసిపేట మండల కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో కాసిపేట



మండల్ ప్రీమియర్ లీగ్ సీజన్ – 3 క్రికెట్ పోటీలకు ఆయన అతిదిగా హాజరై మాట్లాడారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ఆటలను విజయవంతం చేయాలన్నారు.అలాగే నేటి యువత నిషేదిత మత్తు పదార్థాలకు బానిసై విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారనీ ,నిషేదిత మత్తు పదర్థాలు లేని సమాజ నిర్మాణంలో అందరు భాగస్వాములు కావాలని పిలుపునిచాచారు. ఇంత భారీ క్రికేట్ టోర్నీని నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు.అనంతరం బ్యాటింగ్ చేసి క్రీడలను పోటీలను ప్రారంబించారు. కార్యక్రమములో కాసిపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్,పారేస్ట్ డిప్యూటి రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్,నిర్వాహకులు మేరుగు శ్రీనివాస్, దాసరి శంకర్, నామాసాని రాజు, కంటం తిరుపతి, పది ప్రాంచైజ్ యజమానులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.15 రోజుల పాటు జరిగే ఈ టోర్నీలో మ్నొదటి బహుమతి 50 వేల నగదుతో పాటు ట్రోఫి,రెండవ బహుమతి 30 వేల నగదు, ట్రోఫి ఇవ్వనున్నట్లు నిర్వాకులు తెలిపారు.

### నూతన పథకాల అర్హుల గుర్తింపు

## సర్వేను పకడ్బందిగా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్**

**నిర్మల్ ప్రతినిధి సూర్య మేజర్ న్యూస్**

నూతన పథకాల అర్హుల గుర్తింపు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు.ఆదివారం కడం మండలంలోని వివిధ గ్రామాలలో జరుగుతున్న పథకాల గుర్తింపు సర్వే తీరును అదన కలెక్టర్ పరిశీలించారు. మండలంలోని పెద్దూరు గ్రామ పరిధిలోని 69, 70, 71 సర్వే నెంబర్లలో సాగుకు యోగ్యం కానీ 87 ఎకరాలను గుర్తించి రైతుబంధు పథకం నిలిపివేసినట్టు ధ్రువీకరిరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,పథకాల లబ్ధిదారుల గుర్తింపు సర్వేను ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే నిర్వహిస్తున్న సిబ్బందికి పలు కీలక సూచనలు జారీ చేశారు. గ్రామంలో నూతన ఆహార భద్రత కార్డుల లబ్ధిదారుల ఎంపిక క్షేత్రస్థాయి సర్వేలు అధికారులతో కలిసి పరిశీలించారు.అనంతరం లక్ష్మీపూర్ గ్రామంలో రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక సర్వేను పరిశీలించి, నిర్ణీత గడువులోగా లబ్ధిదారుల ఎంపిక సర్వే పూర్తి చేయాలని అధికారులను అదనపు కలెక్టర్ పలుకీలకు సూచనలు చేశారు. ఈనెల 21 వ తేదీన గ్రామ, వార్డు సభలు నిర్వహించి ప్రజలతో పథకాల గురించి చర్చించి, వారి సూచనలు, సలహాలు స్వీకరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాలలో తహసీల్దార్ సుజాత, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.







### పసుపు బోర్డు ఏర్పాటు చేసిన

## ప్రధాని మోడీ

### చిత్రపటానికి పాలాభిషేకం

**సోన్,జనవరి19 సూర్య మేజర్ న్యూస్:**

నిజామాబాద్ జిల్లా కేంద్రంగా జాతీయ పసుపు బోర్డు ఏర్పాటును హర్షిస్తూ సోన్ మండలం మాదాపూర్ గ్రామంలో బీజేపీ నాయకులు రైతులతో కలిసి ఆదివారం ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. 30 దశాబ్దాల రైతుల కల పసుపు బోర్డు ఏర్పాటు అని, జిల్లాలో అధిక శాతం పసుపు రైతులు ఉండటం వారి కలను సాకారం చేసిన ప్రధానికి రుణపడి ఉంటామన్నారు. రైతుల పక్షపాతి ప్రధాని మోదీ అని, పసుపు రైతుల కల సాకారం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేష్, నాయకులు గంగారెడ్డి, సందీప్ రెడ్డి, హన్మంతు, శ్రీనివాస్, గణేష్, మల్లేష్, నరేష్, గంగన్న, మోహన్ రెడ్డి, నవీన్, కళ్యాణ్ రెడ్డి, భోజ రెడ్డి, కిరణ్ రెడ్డి, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



### ఆలయ అభివృద్ధికి

## కృషి చేస్తా

**- రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ చైర్మన్ కోట్నాక తిరుపతి**

2లో



సూర్య
సేవే దినపత్రిక
సోమవారం 20 జనవరి 2025

# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

## - రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ చైర్మన్ కోట్నాక తిరుపతి

**జన్నారం, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్ :** ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు. జన్నారం మండలం పొనకల్ పంచాయతీ పరిధిలోగల వీర్ల గుట్టపై వెలసిన శ్రీ కేతేశ్వర కంకలమ్మ శివాలయం జాతరలో ఆదివారం కోట్నాక తిరుపతి పాల్గొన్నారు. ముందుగా గుట్టపై ఉన్న శివాలయంలో పూజలు చేసిన కోట్నాక తిరుపతిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భక్తులనుద్దేశించి కొట్నాక తిరుపతి మాట్లాడుతూ శ్రీ కేతేశ్వర కంకలమ్మ శివాలయం జాతర ఇంత బ్రహ్మాండంగా జరగడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ జాతర నిర్వహించడం, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడం సంతోషకరమన్నారు. పచ్చని చెట్ల మధ్య కంకలమ్మ కొలువుదీరడం అదృష్టం అన్నారు. మహేంద్రులకు కొంగు బంగారమైన కేతేశ్వర కంకలమ్మను ఆనవాయితీగా ప్రతి సంవత్సరం కొలుచుకోవడం శుభపరిణామం అన్నారు. మేదరులు వెదురు బొంగుతో జీవనం వెళ్లదీస్తుంటారని, అలాంటి వారిపై తరచుగా అటవీ అధికారులు రకరకాలుగా వేధింపులకు గురిచేస్తున్నారు అనే విషయం తమ దృష్టికి వచ్చిందని, ఈ విషయాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సహకారంతో సమస్యలు పరిష్కరిస్తానన్నారు. అడవి హక్కులపై ఆంక్షలు విధించడం సరికాదన్నారు. మునుముందు రోజుల్లో ఆలయం మరింత అభివృద్ధి చెందడానికి తన సహకారం తీసుకోవాలన్నారు.

### రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధికి అండగా నిలుస్తా

### - తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్

రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఏ



విషయంలోనైనా మీకు అండగా ఉంటానని ఇందులో ఎలాంటి అనుమానం లేదని తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ అన్నారు. జన్నారం మండలం పొనకల్ లో వీర్లగుట్టపై జరిగిన కంకలమ్మ శివాలయం జాతరలో ఎర్ర చంద్రశేఖర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎర్ర చంద్రశేఖర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు మున్వర్ అలీ ఖాన్, నోముల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### కంకలమ్మను దర్శించుకున్న పలువురు నాయకులు

జన్నారం మండలం పొనకల్ వీర్లగుట్టపై జరిగిన శ్రీ కేతేశ్వర కంకలమ్మ శివాలయం జాతరలో పలువురు అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిక్కిలినేని రాజశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ పాల్గొని పూజలు చేశారు. అదేవిధంగా పొనకల్ తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, దుమల్ల రమేష్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, మహేంద్ర సంఘం జిల్లా అధ్యక్షులు సూరనేని కిషన్, మంచిర్యాల మహేంద్ర సంఘం అధ్యక్షులు శశిధర్, జిల్లా నాయకులు రాపాల శ్రీనివాస్, గైని శంకర్, నిర్మల్ జిల్లా మాజీ అధ్యక్షులు మదిరే సత్యనారాయణ తదితరులు పాల్గొని పూజలు చేశారు. అదేవిధంగా స్థానిక ఎస్సై రాజవర్ధన్, పొనకల్ కార్యదర్శి రేగొండ రాహుల్ తదితరులు పాల్గొన్నారు. వారినీ ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై రాజా వర్ధన్ వారి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# లబ్ధిదారుల గుర్తింపు సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

మొదటి పేజీ తరువాయి...

ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తులు చేసుకునే విధంగా సూచించాలన్నారు. మండల స్థాయి ఉద్యోగులంతా ఎప్పటికప్పుడు సర్వే తీరును పర్యవేక్షించాలి అన్నారు. ఈనెల 21 వ తేది నుండి గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి ప్రజల నుంచి పథకాలపై సలహాలు సూచనలు స్వీకరించాలన్నారు. ఈ పథకాల మంజూరు ఏక కాలానికి మాత్రమే పరిమితం కాదని, పథకాల అమలు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రజలకు తెలపాలన్నారు. క్షేత్రస్థాయి సర్వేకు వెళ్లిన సిబ్బంది పథకాలపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిసిఎస్ఓ కిరణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, వ్యవసాయ అధికారులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులందరికీ అందించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

మొదటి పేజీ తరువాయి...

సర్వే సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి జాబితా రూపొందించాలని తెలిపారు. అర్హత గల ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని,అధిక ఆదాయం కలిగి అర్హత లేనివారికి రేషన్ కార్డు జారీ చేయకూడదని తెలిపారు. రైతు భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితాలను గ్రామసభలను చదివి వినిపించాలని తెలిపారు. అర్హత గలవారు రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు పథకాల వారీగా అధికారులను నియమించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కాగజ్నగర్ మండలంలోని ఎన్జీవోస్ కాలనీలో రేషన్ కార్డుల ఎంక్వైరీ తీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఇచ్చొడ ఎస్సి కాలనిలో పర్యటించిన

# బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**ఇచ్చొడ, జనవరి 19,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో గల అడిగావ్ గ్రామ పంచాయతీ పరిధిలో గల ఎస్సి కాలనిలో ఆదివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఆకస్మికంగా పర్యటించారు. నాయకులతో కలిసి ఎస్సి కాలనిలో పర్యటించిన బోథ్



ఎమ్మెల్యే అనిల్ జాధవ్‌ను స్థానిక ప్రజలతో ముచ్చటిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనిలో నీటి సమస్య ఉందని తెలిపిన కాలనీ వాసులు కోరిక మేరకు బోర్ కొరకు తక్షణమే భూమి పూజ చేశారు. రానున్న 3,4 రోజుల్లో బోరు వెయిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సి కమ్యూనిటీ హాలును పరిశీలించారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అభిరుచి ఫ్యామిలీ దాభాను

# ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే

**ఇచ్చొడ, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు అభి రెడ్డి



నూతనంగా ఏర్పాటు చేసిన అభిరుచి ఫ్యామిలీ దాభాను ఆదివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అభి రెడ్డి నాయకులతో కలిసి ఎమ్మెల్యే ను సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే అభి రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం జయప్రదం చేయాలి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 జనవరి సూర్య మేజర్ న్యూస్**

సరస్వతి శిశు మందిర్‌లో చదివిన పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనమును జయప్రదం చేయాలని ఆ సమ్మేళనం కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక సరస్వతి శిశు మందిర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ సభ్యులు పాల్గొని మాట్లాడారు. ఫిబ్రవరి 16న ఆదివారం శిశు మందిర్ ఆవరణలో పూర్వ విద్యార్థుల




మహా సమ్మేళనం ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 500 మంది పూర్వ విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వెల్లడించారు. స్థానికంగా ఉన్న పూర్వ విద్యార్థులు తమతో చదువుకున్న విద్యార్థులకు సమ్మేళనం గురించి తెలియజేసి అత్యధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ సమావేశంలో మహా సమ్మేళనం కమిటీ ఉపాధ్యక్షుడు వాసుదేవన శైలేష్, కార్యదర్శి ఇరుకుల్ల శ్రీనాథ్, సమన్వయ కమిటీ సభ్యులు నాగుల శ్రీనివాస్ సమన్వయ, శ్రీ రాం సత్యనారాయణ, సిద్ధంశెట్టి కృపాల్, ప్రధానోపాచార్యులు గుండేటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# జాతర పోస్టర్లు విడుదల

**కాసిపేట,జనవరి 19, సూర్య మేజర్ న్యూస్**


కాసిపేట మండలంలోని కుర్రేఘడ్ లో ఈ నెల 29 నుండి 31 వరకు జరిగే జాతర పోస్టర్లను విడుదల చేశారు. పాహుండి కుపార్ లింగు స్వామి గురు స్వామి కుర్సింగా భూదేశావ్ స్వామి ఆధ్వర్యంలో ఆదివారం అత్యవసర సమావేశం నిర్వహించి జాతర పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఆడే కృష్ణ రావు, ఉపాధ్యక్షులు మధు,సురేందర్,రాము,రాజశేఖర్,తిరుపతి,మనోజ్,రంజిత్,జీవన్ తదితరులు పాల్గొన్నారు.



# పశువుల వాహనం పట్టివేత

**వాంకిడి, జనవరి 19,సూర్య మేజర్ న్యూస్**

అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు ఏఎస్సై పోషెట్టి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. వచ్చిన సమాచారం మేరకు జాతీయ రహదారిపై గల సరాండి టోల్ ప్లాజా వద్ద తనిఖీలు




నిర్వహించగా టిఎస్ 18టి2636 నంబరు గల ఐచర్ వాహనంలో ఎలాంటి ఆధారాలు లేకుండా 17 ఆవులు, 4 ఎడ్లు, 5 గేదెలు తరలిస్తూ పట్టుబడినట్లు తెలిపారు. అక్రమ రవాణ చేస్తూ పట్టుబడిన మహారాష్ట్రకు చెందిన శైలాని. భైంసాకు చెందిన సులేమాన్, ఫసి, గొయేగాంకు చెందిన షేక్ అబ్దుల్, ఆసిఫాబాద్కు చెందిన షేక్ మోసిన్, కెరమెరికి చెందిన అజ్జు అను వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా మహారాష్ట్రలోని గోండ్ పిప్పిరి నుంచి నిజామాబాద్ లోని సబాపుర్ మార్కెట్లో విక్రయించేందుకు తీసుకెళ్తున్నట్లు తేలింది. నిందితులపై కేసు నమోదు చేసి 26 పశువులను కాగజ్ నగర్ గోశాలకు తరలించినట్లు ఏఎస్సై పేర్కొన్నారు.

# ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్నులె నారాయణ

**వాంకిడి జనవరి 19,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని లంజన్వీర గ్రామంలో కొనసాగుతున్న ఇంటింటి సర్వేను కాంగ్రెస్ పార్టీ – మండల అధ్యక్షుడు గుర్నులె నారాయణ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా సర్వేలో ఎలాంటి తప్పిదాలు లేకుండా చూసుకోవాలని అన్నారు. త్వరలో జరిగే గ్రామ సభల ద్వారా అర్హుల జాబితను ప్రకటించడం జరుగుతుందని, తదనంతరం ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది. గ్రామస్తులు పాల్గొన్నారు.



# పురపాలక పురోగతికి ఎమ్మెల్యే వివేక్ అధ్యక్షతన సమీక్షా సమావేశం

**మందమర్రి,జనవరి19,సూర్య మేజర్ న్యూస్**

ముని్సపాలిటీలో చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మునిసిపల్ అధికారులతో సమీక్షించి,పట్టణం పురోగతి సాధించేందుకు పెండింగ్,అభివృద్ధి పనులపై దిశా నిర్దేశం చేశారు. ఆదివారం పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించిన అభివృద్ధి పనుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పట్ల నిర్లక్ష్యం చేయద్దని, పెండింగ్ పనులను అధికారులు సమన్వయంతో పని చేసి నెల రోజులలోపు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.అలాగే పట్టణంలో డ్రైనేజీలో నీరు నిలిచి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తక్షణమే పారిశుద్ధ్య నిర్వహణను మెరుగు





పరచాలని సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యాం సుందర్ కు సూచించారు. గత ప్రభుత్వం చేసిన పనులు ఎన్ని పూర్తయ్యాయి?కానివి ఎన్ని ? మధ్యలో నిలిచిపోయిన వాటిని తక్షణమే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. నూతనంగా నియామకమైన 16 మంది వార్డ్ ఆఫీసర్లను, జూనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అకౌంటెంట్‌లు విధి నిర్వహణలో పారదర్శకంగావ్యవహరించాలనిసూచించారు. అనంతరం నూతనంగా నియమకమైన వార్డ్ ఆఫీసర్లను, జూనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అకౌంటెంట్‌లు ఎమ్మెల్యే వివేక్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నులిగొండ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం సుమతి, మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ సందీప్, రెవిన్యూ ఆఫీసర్ పి కృష్ణ ప్రసాద్, అదికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

## చిత్ర పటానికి పాలాభిషేకం

**మంచిర్యాల టౌన్, జనవరి 19,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసంలో రాష్ట్ర



ప్రభుత్వం మంచిర్యాల మున్సిపాలిటీని కార్పోరేషన్‌గా ఏర్పాటు చేస్తూ గెజిట్ విడుదల చేసిన సందర్భంగా ఆదివారం మంచిర్యాల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ.అనంతరం మంచిర్యాల, నస్పూర్,లక్షెట్టీపేట్ చైర్మన్ల, వైస్ చైర్మన్ల కౌన్సిలర్ల, కో ఆప్షన్ మెంబెర్స్ ,పదవికాలం అయిపోతున్న సందర్భంగా కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,శ్రీమతి కొక్కిరాల సురేఖ వారందరినీ శాలువాలతో సన్మానించి,చిరు కానుక ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ పదవికాలం అయిపోయిందని ప్రజలకు దూరంగా ఉండకుండా,రానున్న రోజుల్లో కూడా నిరంతరం ప్రజలకు సేవ చేస్తూ,కార్పొరేషన్‌లో కూడా కార్పొరేటర్లుగా ఎదగాలని కోరుకుంటున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, నస్పూర్ మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్,లక్షెటీపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,నాయకులు,మహిళా నాయకురాలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంఘం 2025 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**రామకృష్ణాపూర్, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గౌడ కుల బాంధవుల ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ గౌడ సంఘం 2025 సంవత్సర క్యాలెండర్ ను ఆదివారం ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో 30 మంది గౌడ కుల బాంధవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సొసైటీని పటిష్టం చేయడానికి ఈనెల 26వ తేదీన ఠాగూర్ స్టేడియంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరుగుతుంది అని తెలిపారు. కావున రామకృష్ణాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గౌడ కుల బాంధవులంతా కూడా పాల్గొని మన హక్కుల కోసం పోరాడగలిగే నూతన కమిటీని ఎన్నుకోవడానికి నిర్ణయించడం జరిగింది. కావున ఈనెల 26వ తేదీన బిజోన్ సెంటర్ లోని గణేష్ టెంపుల్ ముందు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఉదయం 8.45 గంటలకు జెండా ఆవిష్కరణ అనంతరం ఠాగూర్ స్టేడియంలో జరిగే నూతన కమిటీ ఎన్నికల్లో అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని కోరడమైనది అని తెలిపారు.




### శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల

## 'అ'పూర్వ విద్యార్థుల కలయిక

**మందమర్రి, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో 2004-05



సంవత్సరంలో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒక చోట కలిసి ఆత్మీయ సమ్మేళనం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో 2004-05 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఎక్కడెక్కడో స్థిర పడిన వారు ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలువడంతో వారి ఆనందానికి అవధులు లేక కొందరు ఉద్వేగానికి లోనయ్యారు. పదవ తరగతి తర్వాత ఉన్నత చదువులు పూర్తి చేసి ఉద్యోగం, కుటుంబాలతో బిజీగా ఉంటున్న బాల్య మిత్రులు ఒక్క చోటికి చేరి సందడి చేశారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని చిన్ననాటి గత స్మృతులను, మధురానుభూతులను నెమరేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ సృష్టిలో మరపురానిది, మధురమైనది స్నేహబంధం మాత్రమేనని అన్నారు. శ్రీ సరస్వతి విద్యా పీఠం విద్యతో పాటుగా సంస్కారం కూడ నేర్పించిందని అన్నారు. మిత్రులందరిని కలవడంతో తిరిగి బాల్యంలోకి వెళ్లినట్లు అనిపిస్తుందని, ఆనాటి బడి జ్ఞాపకాలను గుర్తు చేసి మనస్సుకు హాయి ఉందని సంతోషం వ్యక్తం చేశారు. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థులు కేరింతల నడుమ నృత్యాలు ప్రదర్శించగా పలువురిని అలరించాయి. ఉదయం నుండి ఆడి పాడి సందడి చేసిన స్నేహితులు ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకునే సమయం మొదలు కావడంతో బరువెక్కిన గుండెలతో ఒకరినొకరు గట్టిగా హత్తుకుని ఒకవైపు సంతోషాన్ని మరోవైపు భాగోద్వేగంతో పయనమయ్యారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కార్యదర్శి డి గోవింద రావు, అకాడమిక్ ఇన్చార్జి పూదరి సత్యనారాయణ, జిల్లా సహ కార్యదర్శి సూరం లక్ష్మీనారాయణ, పాఠశాల కార్యదర్శి దాసరి రాములు, పాఠశాల ప్రధాన ఆచార్యులు కట్ట శిరీష, కోశాధికారి డి సారయ్య, పూర్వ ఆచార్యులు సారంగపాణి,వై సత్యనారాయణ, పద్మావతి, రామకోటేశ్వరి, శారద, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## 20వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జనవరి 19, సూర్య మేజర్ న్యూస్**

రేపటి (20వ తేదీ నాటి) ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు.అధికారులంతా క్షేత్ర స్థాయిలో నూతన పథకాల లబ్ధిదారుల ఎంపిక సర్వేలో ఉన్నందున కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి, క్షేత్రస్థాయి సర్వేలో అధికారులకు సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.



## గౌడ మొక్కు తీర్చుకున్న కాంగ్రెస్ నాయకులు

**పెంబి, జనవరి 19,సూర్య మేజర్ న్యూస్:**

గత ఏడాది శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెడ్మ బొజ్జు పటేల్ గెలుపొందితే మేకను బలిచ్చి మొక్కు చెల్లిస్తామని పెంబి మండలంలోని మందపెల్లి గ్రామంలోని పెద్దమ్మ గుడిలో కాంగ్రెస్ నాయకులు జూగంత్ రావు, మంద లింగారెడ్డి, హేమ్లా నాయక్ భీమ్



రావులు మొక్కు కున్నారు. కోరుకున్నట్టుగానే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఎన్నికల్లో గెలుపొందడంతో నాయకులు ఆదివారం ఆలయంలో మొక్కు తీర్చుకున్నారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సల్ల స్వప్నిల్ రెడ్డి, జేబీఎం జిల్లా అధ్యక్షులు తులాల శంకర్,భీమ్ రావు, వెడ్మ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీపై దిష్ప్రచారం చేస్తే సహించేది లేదు

**బెజ్జూర్,జనవరి 19,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల కేంద్రంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎంఎల్సి దండే విఠల్ అనుచరులు కాంగ్రెస్ పార్టీ టిపిసిసి మెంబర్ అర్షద్ హుస్సేన్ అధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఎల్సిపై ఆయన అనుచరులపై సిర్పూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రావి శ్రీను వర్గీయులు అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని వారన్నారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్



ఆదేశాల మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దీపాదాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరామని,కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ,రాబోయే ఎన్నికల్లో సిర్పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలపు కోసం కృషి చేస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకునే రావి శ్రీను వర్గీయులు తమపై దుష్ప్రచారం చేస్తుండడం సిగ్గుచేటని పార్టీలో ఉంటూ వారు కాంగ్రెస్ పార్టీకే వెన్నుపోటు పొడుస్తున్నారన్నారు.ఎంఎల్సి దండే విఠల్ సిర్పూర్ నియోజక వర్గంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరిస్తూ,నియోజకవర్గంలో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని,దీన్ని చూసి కళ్ళు మండి రావి శ్రీను వర్గీయులు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.రాబోయే రోజుల్లో ఎమ్మెల్సీ దండే విఠల్ అనుచరులపై మళ్ళీ ఇంకో మారు దుష్ప్రచారం చేస్తే సహించలేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ రాచకొండ శ్రీవర్ధన్,మాజీ జెడ్పి చైర్మన్ సిడం గణపతి,మాజీ జెడ్పిటిసిలు పంద్రం పుష్పలత,సముద్రాల రాజన్న,సిర్పూర్ మాజీ ఎంపీపీ ఈర్ల సత్యనారాయణ,ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అడెల్లి పోచమ్మను దర్శించుకున్న గండి రామన్న ఆలయ చైర్మన్

**సారంగాపూర్, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండలంలోని అడెల్లి పోచమ్మ ఆలయాన్ని ఆదివారం రోజున నిర్మల్ జిల్లా గండి రామన్న ఆలయ చైర్మన్ భూరాజ్ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు, సీనియర్ అసిస్టెంట్ రాజేష్ వారికి ఆహ్వానం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించరు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు సుమన్ తదితరులు ఉన్నారు.



# అక్షరధాతకు అశ్రునివాళి

**- కేకే విద్యా విహార్ విద్యాసంస్థల అధినేత గూటి షౌకత్ అలీ ఖాన్ సంతాప సభ**

**- ముఖ్య అతిథులుగా చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి,మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు**







**బెల్లంపల్లి, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్:**

మందమర్రి కేకే విద్యా విహార్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు గూటి షౌకత్ అలీ ఖాన్ సంతాప సభకు ముఖ్య అతిథులుగా చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి,మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మందమర్రి ఎమ్మార్వో సతీష్ కుమార్, మందమర్రి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సీఐ శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్, కొల్బెల్ట్ ఏరియా ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మరియు సిద్దయ్య పాల్గొని మాట్లాడారు. 45 సంవత్సరాల క్రితం కోల్బెల్ట్ ఏరియా మందమర్రి పట్టణంలో గూటి షౌకత్ అలీ ఖాన్ కేకే విద్యా విహార్ విద్యాసంస్థలు స్థాపించి,ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన మహానుభావుడని వారిని కొనియాడారు. తదుపరి షౌకత్ అలీ ఖాన్ సతీమణి,వారి కుమారులు,పూర్వ విద్యార్థులు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేస్తూ విద్యార్థులు మాట్లాడారు. మా అందరికీ మార్గదర్శకుడైన గూటి షౌకత్ అలీ ఖాన్ ఈనెల 7వ తేదీన మమ్మల్ని శాశ్వతంగా విడిచిపెట్టారు. ఆయన ఏకైక లక్ష్యం విద్యతో సమాజం అభివృద్ధి చెందాలని ఉండేది. మందమర్రి ప్రాంతానికి, ముఖ్యంగా సింగరేణి కాలరీస్‌లో పని చేసే కుటుంబాలకు, ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివి. విద్యా మార్గంలో గూటి షౌకత్ అలీ ఖాన్ పాత్ర 1980లలో, మందమర్రిలో కె.కె. విద్యావిహార్ పాఠశాల స్థాపించి, చిన్నారుల విద్యా ప్రయాణానికి గూటి షౌకత్ అలీ నాంది పలికారు. ఆయన హృదయం విద్యార్థులందరి కోసం ధారాదత్తమై ఉండేది. ఈ పాఠశాల ద్వారా సింగరేణి కాలరీస్ కార్మికుల పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దబడింది.కొన్ని సంవత్సరాల్లోనే ఇది చిన్న పాఠశాల నుండి జూనియర్ కళాశాలగా అభివృద్ధి చెందింది.

## పూర్వ విద్యార్థుల విన్నపం..

గూటి షౌకత్ అలీ ఖాన్ ప్రారంభించిన కె.కె. విద్యావిహార్ స్థలం మాకు ఎంతో ప్రాముఖ్యత కలిగినది. ఆ స్థలాన్ని సామాజిక సేవకు , సమాజ అభివృద్ధికి కేంద్రంగా మార్చాలని మా ఆశయం. మా ప్రతిపాదన ప్రకారం ఆ స్థలాన్ని జ్ఞాన కేంద్రంగా అభివృద్ధి చేయాలని అనుకుంటున్నాము. ఈ కేంద్రంలో పఠన సహాయ కార్యక్రమాలు మరియు విద్యాసంబంధిత సేవలు అందుబాటులో ఉంటాయి. ఈ సేవలను మా పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తాము, తద్వారా వారు తమ గ్రామానికి సేవలు అందించగలుగుతారు. ఇది సింగరేణి కాలరీస్ కార్మికుల పిల్లల భవిష్యత్తు అభివృద్ధికి మరియు సమాజం అభివృద్ధికి దోహదపడుతుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం సుమారు 15 లక్షలు అవుతుందని అంచనా. మా పూర్వ విద్యార్థుల సంఘం ద్వారా కొంత నిధులు సేకరిస్తున్నాము,కానీ ఇది పూర్తిచేయడానికి ప్రభుత్వ సహాయం అత్యంత అవసరం. అందువల్ల, ఈ ప్రాజెక్టుకు కావలసిన నిధుల్లో ప్రభుత్వం నుంచి కొంత సహాయం అందించాలనమని మనవి చేస్తున్నాము.

## సమాజం అభివృద్ధికి మీ మద్దతు అవసరం..

ఈ ప్రణాళికతో మందమర్రి, సింగరేణి కాలరీస్ తదితర ప్రాంతాల విద్యార్థులకు శాశ్వత విద్యా వనరులు అందుబాటులోకి వస్తాయి. ఇది సమాజానికి, విద్యారంగానికి, ముఖ్యంగా భవిష్యత్తు తరాలకు అందించే ఒక అమూల్యమైన సేవ అవుతుంది.మీ విలువైన సమయాన్ని కేటాయించి మా విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్నందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ వినయపూర్వకంగా, కె.కె. విద్యావిహార్ పాఠశాల పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరారు.

---

**బెల్లంపల్లిలో యాభై ఏళ్ల తర్వాత**

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**బెల్లంపల్లి, జనవరి 19, సూర్య మేజర్ న్యూస్:**

యాభై ఏళ్ళ తర్వాత అందరం కలవడం మర్చిపోలేని జ్ఞాపకంగా జీవితంలో మిగిలి పోయిందని బెల్లంపల్లి పట్టణంలోని సీఎస్ఐ ఇంగ్లిష్ మీడియం పాఠశాల పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఆదివారం పాటశాల ఆవరణలో ఏర్పాటు చేసిన 1974–75సంవత్సరపు పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమావేశం పూర్వ విద్యార్థులు పట్టి శివకుమార్,ఎం డీ సాదిక్ పాషా,దాసరి రాజలింగుల ఆధ్వర్యంలో విద్యార్థుల గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాటి ఉపాధ్యాయులు ప్రాశాద రావు,ప్రకాశ రావు, మధూకర్ లు ముఖ్యతిదిగా హాజరై మాట్లాడారు. నాటి విద్యార్థులు తమపై పూలు చల్లుతూ ఆహ్వానం పలుకడం జీవితానికి మధుర జ్ఞాపకాలను గుర్తుచేస్తుందని పేర్కొన్నారు.



చదువు, సంస్కారమే విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లిందని తెలిపారు. ఈ పాటశాలలో చదివిన సీ.వీరేశం, డానియెల్ సాగర్‌లు అడిషనల్ ఎస్పీ లుగా,సీ హెచ్ పూర్ణ చందర్ రావు సీటీవోగా పని చేసి ఉన్నత స్థాయికి ఎదిగారని. పేర్కొన్నారు. అంతే కాకుండా ఇంకా అనేక మంది ఈ బ్యాచి విద్యార్థులు సింగరేణి ప్రభుత్వ శాఖల్లో అనేక ఉన్నత ఉద్యోగాలు చేసి ఉద్యోగ విరమణ పొందడం తాము కూడా అవిశ్రాంత ఉద్యోగులుగా పూర్వ విద్యార్తు లతో ఒకేచోట కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

---

## టీఎన్జీవో కాలని అభివృద్ధి కోసం ఎమ్మెల్యేకి వినతి

**మంచిర్యాల టౌన్, జనవరి 19,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ పాలకవర్గం ఎన్నికైన సందర్భంగా గడియారం శ్రీహరి,అధ్యక్షులు మొహమ్మద్ హబీబ్ హుస్సేన్,కార్యదర్శి,సంద్ర మొండయ్య,ఉపాధ్యక్షులు,సభ్యురాలు బేతు కళావతి సారథ్యంలో శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుని కలిసి సొసైటీ అభివృద్ధి సమస్యలు ఆదివారం విన్నవించారు.అందులో




భాగంగా 23 గుంటల పార్కు స్థలములో కమ్యూనిటీ హాలు నిర్మించుటకు,టీఎన్జీవో కాలని -1 లో,టీఎన్జీవో కాలని -2 లో 40 రోడ్లు,ప్రధాన డ్రైన్ నిర్మాణం చేపట్టాలని కోరనైనది.అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఇట్టి సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని హామీఇచ్చారు.ఈ కార్యక్రమములో పద్మ,బి.దేవి,యం.చంద్రశేఖర్ రెడ్డి,పి.తిరుపతి,యం.రవీందర్ రావు,సి.హెచ్.మధుసూదన్ రెడ్డి,కాశెట్టి నానయ్య,డేవిడ్ రాజు,సర్దార్ అహ్మద్, బి.కుమారస్వామి పాల్గొన్నారు.

---

## చట్ల ఉమేష్ సేవలు అభినందనీయం

**బోథ్, జనవరి 19,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త, సొసైటి డైరెక్టర్ చట్ల ఉమేష్ సేవలు అభినందనియం అంటూ ఉపాధ్యాయులు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన చేస్తున్న సేవలకు గాను బోథ్ ప్రభుత్వ ఉపాధ్యాయుల వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఉమేష్ కు ఘనంగా సన్మానం చేశారు. స్థానిక ఎమ్ఆర్సీ భవనం ముందు ఆవరణ



పూర్తిగా గుంతల మయంగా మారి బురదతో నిండడంతో నిత్యం కార్యాలయానికి వచ్చే ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతుండేవారు. కాగా ఈ సమస్యను పలువురు ఉపాధ్యాయులు ఉమేష్ దృష్టికి తీసుకెళ్ళాడంతో వెంటనే స్పందించిన ఆయన ఎర్ర మొర్రం పోయించి చదును చేయించి సమస్యను పరిష్కరించాడు. దింతో ఉపాధ్యాయులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. యువత సామాజిక సేవల్లో ముందుడడం అభినందనియమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఈఓ కుమ్మరి పోశెట్టి, ఉపాధ్యాయులు ఆర్టీవీ ప్రసాద్, అప్పాల శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, అమరేందర్, హన్మాండ్లు, శంకర్, గంగారాం, పడిగెల విజయకుమార్, లక్ష్మణ్, గంగయ్య, సాగర్, రమేష్,, బ్రహ్మానందం, రఘుపతి, విశ్రాంత ఉపాధ్యాయులు సురేష్ వైద్య, మురళీధర్, జి.శంకర్, గణపతి, రాజేశ్వర్ రెడ్డి, సదానందం, దివాకర్ రెడ్డి, మోహినొద్దీన్, నరేందర్, శంకర్, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

---

## యువత సమత సైనిక్ దళ్ భాగస్వాములు కావాలి

**- సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సిద్దార్థ**

**వాంకిడి జనవరి 19,సూర్య మేజర్ న్యూస్**

యువకులు సమతా సైనిక్ దళ్ భాగస్వాములై సమాజ సేవ చేయాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సిద్ధార్థ రాంమూర్తి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహారలో ర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అథిదిగా పాల్గొని మాట్లాడారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలంటే ఎస్-ఎస్ఈ సైనికులుగా మారాలని అన్నారు. బుద్ధుడు, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా సమ సమాజ స్థాపనలో భాగంగా అనేక కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని అన్నారు. ఫిబ్రవరి చివరి వారంలో ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సామాజిక ఉద్యమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కాగజ్నగర్, వాంకిడి, కౌటాల ప్రాంతాల్లో చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్ఎస్ఈ సైనికులు పెద్ద ఎత్తున పాల్గొనాల్సి ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్టి నాయకుడు, బిఎస్సీ చంద్రపూర్ జిల్లా ఇంచార్జీ సురేష్ మేస్రం. బిఎస్ఐ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహెూల్కర్, నాయకులు దుర్గం సందీప్, విలాస్, రాజేంద్ర ప్రసాద్, చింటు, రాజేశ్వర్, మనోజ్, తదితరలు పాల్గొన్నారు.



---

## రాజరాజేశ్వర దేవస్థాన కమిటీ ఎన్నిక

**కడెం,జనవరి 19,సూర్య మేజర్ న్యూస్,**

కడెం మండలంలోని లింగాపూర్ రాజరాజేశ్వర దేవస్థానం కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాదాసు రాజేందర్, ఉపాధ్యక్షులుగా లక్క వత్తుల నారాయణ, కోశాధికారిగా గుండ సతీష్, ప్రధాన కార్యదర్శిగా పాకాల రమేష్, కమిటీ సభ్యులుగా గరక రాజేష్,జోరిగల లక్ష్మణ్, ముత్తినేని రమేష్, గుండ నరేష్, బోదాసు రాజన్న, సుతారి రవి, ఆరెల్లి రాజేశ్వర్, రెంటం రాజేశ్వర్, కమ్మల స్వామి, సుతారి రాకేష్, తదితరులను ఎన్నుకున్నారు. 21 వార్షికోత్సవం ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుందామని గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు తెలిపారు.




# గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

**- అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు**
**- గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరణ**
**- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ**
**- జిల్లా పాలనాధికారి రాజర్షి షా**

**ఆదిలాబాదు,సూర్య మేజర్ న్యూస్**

రేషన్ కార్డులు , రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ఫీల్డ్ వెరిఫికేషన్, గ్రామ సభల పై ఆదివారం గూగుల్ మీట్ నిర్వహించి,సంబంధిత అధికారుల సందేహాలను నివృత్తి చేసిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా.జిల్లా పాలనాధికారి రాజర్షి షా నాలుగు పథకాల పై ఆదివారం సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామసభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని గతంలో నిర్వహించిన ప్రజపాలన గ్రామసభల మాదిరిగానే 21 నుండి చేపట్టే గ్రామ సభలను నిర్వహించాలని, ప్రతీ రోజు ఒక గ్రామ పంచాయతీలో మాత్రమే గ్రామ సభలు నిర్వహించాలని, గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని స్పష్టం చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్లు జారీ చేయడం జరుగుతుందని రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియాని చివరి లబ్ధిదారుల వరకు అందించడం జరుగుతుందని ఎలాంటి




ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుందని ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డ్ల లబ్ధిదారుల జాబిత కులగణన (సామాజిక) సర్వే ఆదారంగా తయారు చేసిందని ఇది తుది జాబితా కాదని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుందని,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పుల కై దరఖాస్తులు కూడా స్వీకరించడం జరుగుతుందని ఇప్పటికే,గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు.ఫీల్డ్ వెరిఫికేషన్ రెపటిలోగా పూర్తి చేయాలి,గ్రామ సభలో కలెక్ట్ చేసేటప్పుడు హెడ్ ఆఫ్ ద ఫ్యామిలి నంబర్, పేర్లు, ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్ అడ్రస్ తీసుకోవాలి. ఎవరిదైనా పేర్లు మిస్ అయితే ప్రజాపాలన మీ సేవ కేంద్రాల లో దరఖాస్తులు చేసుకోవచ్చు. రేషన్ కార్డులకు సంబంధించి ప్రతిదీ రిజిష్టర్ లో నమోదు చేయాలి. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబిత ఇంటి స్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని సూచించారు.జిల్లాలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని రేషన్ కార్డుల మంజూరికి దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొన సాగుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసా లబ్దిదారులను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ కుటుంబంలో మహిళల బ్యాంకు ఖాతాల కే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని బదిలీ చేయడం జరుగుతుందని ఆన్నారు.గూగుల్ మీట్‌లో ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మ.ట్ , సీఈఓ జితేందర్, ఎంఆర్ఓ., డిపిఓ.,డిఏఓ.,సివిల్‌సప్లై, ఎంపిడిఒ,వ్యవసాయ అధికారులు,ఎంపిఓ.లు, మున్సిపల్ కమిషనర్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20న ప్రజావాణి రద్దు

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాదు,జనవరి 19,సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లాలో రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే కార్యక్రమం జరుగుతున్న దృష్ట్యా అధికారులు సర్వే ప్రక్రియలో నిమగ్నమై ఉన్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఈనెల 20న జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## అదిలాబాద్ ఐసిఐసిఐ బ్యాంకులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న రైతు మరణం పై విచారణ చేపట్టిన పోలీసులు

**- వివరాలను వెల్లడించిన రూరల్ సిఐ కె ఫణిదర్**

**ఆదిలాబాదు,జనవరి19,సూర్య మేజర్ న్యూస్ :**

అదిలాబాద్ ఐసిఐసిఐ బ్యాంకులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న రైతు మరణం పై విచారణ చేపట్టిన పోలీసులు. వివరాలలోకి వెళితే బేల మండలం రేణుగుడ గ్రామానికి చెందిన జాదవ్ దేవరావ్ గఅనే వ్యక్తి 2019 సంవత్సరంలో ఐసిఐసిఐ బ్యాంకు అదిలాబాద్‌లో తన ఐదు ఎకరాల పొలాన్ని మాడిగేజ్ చేసి,కిసాన్ క్రెడిట్ మాడిగేజ్ లోన్ 3,40,000 రుణాన్ని తీసుకున్నాడు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి వడ్డీ రుణాన్ని చెల్లించవలసి ఉంటుంది. చివరి వడ్డీ 2024 మే నెలలో చెల్లించడం జరిగింది. అక్టోబర్లో చెల్లించాల్సిన వడ్డీ చెల్లించలేదు. దీనికై బ్యాంక్ అధికారులు ప్రతిసారి ఫోన్ చేయడంతో మనస్థాపానికి చెంది ఆత్మహత్య చేసుకున్నాడని జాదవ్ దేవరావ్ కొడుకు ఆకాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన మావాల పోలీసులు ఐసిఐసిఐ బ్యాంకు వెళ్లి అక్కడ బ్యాంక్ మేనేజర్‌ను, బ్యాంక్ సిబ్బంది విచారించగా జాదవ్ దేవరావు బ్యాంకులో రుణం తీసుకున్న వాస్తవమేనని అయితే అతనికి వడ్డీ చెల్లించాలని బ్యాంకు నుండి గాని మా సిబ్బంది నుండి గాని ఎలాంటి ఒత్తిడి తెలియదని, అదేవిధంగా మా యొక్క బ్యాంకు డిఫాల్ట్ లిస్టులో కూడా అతని పేరు లేదని, అతని ఇంటికి గాని ,అతనికి గాని బ్యాంకు వడ్డీ కట్టవలసిందిగా ఏలాంటి వేధింపులకు పాల్పడలేదని తెలిపారు. బ్యాంకులో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు సిసి కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించగా, జాదవ్ దేవరావు అనే వ్యక్తి మోనోసిల్ అనే పురుగుల మందు బాటిల్‌ను ముందుగానే తీసుకొని వచ్చి బ్యాంకు బయట తాగి, తర్వాత లోపలికి వచ్చి తాగినట్లు రికార్డు అయినది. విచారణలో జాదవ్ దేవరావ బ్యాంక్‌కి వచ్చిన తర్వాత బ్యాంక్ అధికారులతో కానీ అక్కడ సిబ్బందితో మాట్లాడినట్టుగాని, వాగ్వాదం చేసుకున్నట్లు గాని జరగలేదు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయని కోణంలో విచారణ చేపట్టిన పోలీసులు అతని భార్యకు కిడ్నీ సమస్య వంటి అనారోగ్య సమస్యలు ఉన్నట్లు తెలిసింది. జాదవ్ దేవరావు కొడుకు ఆకాశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు,పంచనామా నిర్వహించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పచెప్పడం జరిగింది. అయితే ఇప్పటివరకు జరిగిన విచారణలో బ్యాంక్ అధికారుల ఒత్తిడి ఉన్నట్లు తేలలేదు,అయితే ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారని కోణంలో పోలీసులు పూర్తి విస్తాయి విచారణ చేపడుతున్నట్లు రూరల్ సీఐ కె. ఫణిదర్ తెలిపారు.పూర్తి విచారణ అనంతరం బ్యాంకు అధికారులపై చేసిన ఆరోపణలు నిజమైతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.

## పత్రిక పాత్రికేయులకి ఘనంగా సన్మాన

**రెబ్బెన,సూర్య మేజర్ న్యూస్** :కొమురం భీం (ఆసిఫాబాద్)లి: జిల్లాలోని రెబ్బెన మండలం నంబాల గ్రామంలో జర్నలిస్టులకు అరుదైన గౌరవం లభించింది. ఇటీవలే ఆక్టివ్ జర్నలిస్టులు అందరూ రెబ్బెన లో ప్రెస్ క్లబ్ కమిటీ నిర్వహించిన సందర్భంగా వారికి నంబాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ చెన్న సోమశేఖర్ ఆధ్వర్యంలో రెబ్బెన మండల పత్రికా పాత్రికేయులకి నంబాల గ్రామ ప్రజల సమక్షంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కమిటీ గౌరవ అధ్యక్షులు సమిదల సంపత్ కుమార్ మరియు అధ్యక్షులు జగడం సత్యనారాయణ జనరల్ సెక్రెటరీ వనపర్తి వినయ్ కుమార్ మరియు కోశాధికారి కస్తూరి రమేష్ మరియు కమిటీ గౌరవ సభ్యులు



కురుసింగా రామస్వామి, ఇప్ప పోచయ్య, డికొండ సంజీవ్ కుమార్, సలిగొమ్ముల దాసు బాబు, పత్యం రమేష్, మంతెన సాయి సుప్రాజ్, దామర చంద్రశేఖర్, లావుడే దేవయ్య, సాయిబాబా, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాజీ అనిల్ గౌడ్, మండల అధ్యక్షుడు లావుడ్య రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గం దేవాజీ, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు పస్తం పోషం, యూత్ నియోజక వర్గ అధ్యక్షుడు కమల్, సీనియర్ నాయకులు దుర్గం రవీందర్, కేసరి కిషన్ గౌడ్, మద్దెల సురేందర్ రాజు, గుడి డైరెక్టర్ విమల, కుసుమ విజయ, పద్మ, ఏర్రం తిరుపతి,లింగంపల్లి ప్రభాకర్, మండల యూత్ అధ్యక్షుడు పుదారి సాయి, ఉపాధ్యక్షులు ఇంగు సాయి, జటంగుల సంజయ్, పార్వతి సాయి, అడే శంకర్, రంగు శ్రీనివాస్ గౌడ్, దాసరి శ్రీనివాస్ గౌడ్, ఉప్పులేటి మల్లేష్, పిర్సింగుల రాజన్న, పుదరీ రాజు, ఆకుల సురేష్ గౌడ్, కస్తూరి మహేష్, పాస్తాం రాజు, రాకేష్, పెండ్యాల హరీష్, గుండా మహేష్ గౌడ్,గోలెం మల్లేష్,పుదారి శంకర్, గుండా రవీందర్ గౌడ్, గోలెం రాజేశం,డోలకాసి గోపాల్, కుమ్మరి రాజయ్య, చెన్న కార్తిక్, చెన్న సాయి కుమార్,పుదరి నరేష్,బొడ్డు గోపాల్, బొమ్మినేని నరేందర్, అడపా కుశన్న,కుందారపు గురువయ్య, పిరిసింగుల తిరుపతి, గ్రామస్థులు పాల్గొన్నారు

## 24 గంటల లోపే 14 సంవవత్సరాల బాలుడి హత్య కేసుని ఛేదించిన నిర్మల్ పోలీసులు

**- నేరం చేసిన వారు నిర్మల్ పోలీసులనుండి తప్పించుకోలేరు,**

**నిర్మల్ జనవరి 19, సూర్య మేజర్ న్యూస్**

చిట్యాల గ్రామ శివారులో చింతల చెరువు వద్ద బండ రాయి తో మోడి చనిపోయి పడి ఉన్న రిషిని చూసి స్థానికులు తన తల్లి రాజమణికి చెప్పారు. చిట్యాల గ్రామంలో గత సంవత్సరం భర్త చనిపోయిన రాజమణికి ఇప్పుడు ఒక్కగానొక్క కొడుకు కూడా లేకుండా పోయాడనీ రోదిస్తూ వెంటనే నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కంప్లయింట్ చేయటం జరిగింది.కేసు నమోదు చేసిన ఎస్ఐ లింబాద్రి వెంటనే నిర్మల్ ఏఎస్పి రాజేష్ మీనాకి తెలియజేసారు. తక్షణమే స్పందించిన ఏ.ఎస్పి ఎస్పికి వివరాలు తెలియజేసారు.శనివారం ఉదయం ఇట్టి కేసు వివరాలు తెలుసుకున్న జిల్లా ఎస్పీ డా .జి.జానకి షర్మిల స్వయంగా సంఘటన స్థలాన్నికి వెళ్లి క్లూస్ టీం,డాగ్ స్క్వాడ్‌నీ,సీసీఎస్‌తో పాటు నాలుగు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి రాజేష్ మీనాకి సూచనలు ఇస్తూ ఈ కేసుని చేదించేవరకు



పర్యవేక్షించారు.డాగ్ స్క్వాడ్ ద్వారా కొన్ని అనుమానాలు తలెత్తాయి. వెంటనే స్పందించిన ఏ.ఎస్పి సూచనల మేరకు ఒక అనుమానితుడిని పట్టుకుని విచారణ చేయగా తను నేరం ఒప్పుకోవటం జరిగింది.అదే గ్రామానికి చెందినా తోకల రాజేశ్వర్‌కి హెూమోసెక్స్ అలవాటు కలదు.కామవాంఛ తీర్చుకోవటం కోసం ఈనెల 17న అర్థ రాత్రి సమయంలో చిట్యాల గ్రామనికి చెందిన 13 ఏళ్ళ బాలుడిపై అత్యాచారానికి పాల్పడి ఇట్టి విషయం ఎవరికైనా తెలుస్తుంది అని భయపడి మత్తులో అట్టి బాలున్ని అతి కిరాతకంగా బండరాయి తో కొట్టి దారుణంగా హత్య చేసినాడు.ఏ.ఎస్పి నేతృత్వంలోని టీం,జిల్లా డాగ్ స్క్వాడ్,క్రైం టీం నూతన సాంకేతిక పరిజ్ఞానంతో నేరస్తుడిని హత్య జరిగిన కొద్దీ గంటలలో అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినారు.ఇట్టి కేసులో సూచనలు,సలహాలు అందించిన అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి,ఏ.ఎస్పి రాజేష్ మీన,ఇన్స్పెక్టర్ రామ కృష్ణ, సి.సి.ఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణ,ఎస్ఐలు లింబాద్రి,సందీప్, సాయి కిరణ్, ,డాగ్ స్క్వాడ్ సిబ్బంది లను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ అభినందించారు.